# ప్రజాజ్యోతి

## కరీంనగర్

రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, పెద్దపల్లి

శనివారం 15 ఆగస్టు 2026 www. praja jyothi news.com పేజీలు:12




## వేములవాడపట్టణములో ఘనంగాతిరంగా కార్యక్రమం

02లో

వేములవాడ,ఆగస్టు,14:ప్రజాజ్యోతి.

వేములవాడలోని గౌతమ్ మోడల్ స్కూల్లో విద్యార్థులందరికీ జాతీయ జెండాలను పంపిణీ చేసి, జాతీయ జెండా గౌరవం, దేశభక్తి, జాతీయ సమైక్యతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతాపరామకృష్ణ మాట్లాడుతూ, "దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉంది.



# నిరాధార ఫిర్యాదులు, తప్పుడు ప్రచారాన్ని ఉపేక్షించం

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష- అధికారులను అప్రతిష్ఠపాలు చేయాలనే ఉద్దేశంతో ఫిర్యాదు చేసిన బొబ్బిలి సత్యనారాయణకు లోకాయుక్త రూ.10 వేల జరిమానా- తప్పుడు సమాచారం వ్యాప్తి చేసే వారిపై చట్టప్రకారం చర్యలు తప్పవు

పెద్దపల్లి ప్రతినిధి, ఆగస్టు-14 ప్రజా జ్యోతి:

అధికారులపై నిరాధార ఆరోపణలు చేస్తూ తప్పుడు ప్రచారం చేసే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష స్పష్టం చేశారు. సామాజిక కార్యకర్తగా చెప్పుకునే పెద్దపల్లి మండలం రాఘవపూర్ కు చెందిన బొబ్బిలి సత్యనారాయణ అధికారులను అనవసరంగా అప్రతిష్ఠపాలు చేసే విధంగా లోకాయుక్తలో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. పెద్దపల్లి రాఘవాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో ఏల్లమ్మ ఆలయ నిర్మాణానికి సరైన అనుమతులు లేవంటూ బొబ్బిలి సత్యనారాయణ 02.01.2023న లోకాయుక్త కు ఫిర్యాదు చేసినట్లు కలెక్టర్ తెలిపారు.

వివరాలు 2లో

# బీజేపీ దళితులను అవమానిస్తుంది

- రాష్ట్ర ప్రభుత్వవిప్, ఆది. శ్రీనివాస్

వేములవాడ,ఆగస్టు,14:ప్రజాజ్యోతి.



కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు, దళిత నాయకుడు మల్లికార్జున ఖర్గే ప్రసంగించిన సభా వేదికను శుద్ధి పేరుతో హవనం చేయడం కుల వివక్షకు, సామాజిక విభజనకు నిదర్శనమని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తీవ్రంగా ఖండించారు.

వివరాలు 2లో

# కొలువుతీరిన నూతన పి ఏ సి ఎస్ పాలకవర్గం ముఖ్య అతిథిగా హాజరైన

## - ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి

# - రైతులకు పాక్స్ లు వెన్నుదన్నుగా నిలవాలి





ఇల్లంతకుంట ఆగస్టు 14(ప్రజా జ్యోతి)

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు రైతులకు వెన్నుదన్నుగా నిలవాలని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. శుక్రవారం రోజు జరిగిన రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల ప్యాక్స్ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. చైర్మన్ గా ఊట్కూరి వెంకట రమణారెడ్డి, వైస్ చైర్మన్ గా యాస తిరుపతి, డైరెక్టర్లు: సొల్లు కవిత, ఉప్పుల సంజీవరెడ్డి, సింగిరెడ్డి లక్ష్మి, కేతిరెడ్డి నవీన్ కుమార్ రెడ్డి, కోనేటి నర్సయ్య, ముక్కిస ఎల్లారెడ్డి, గుండా వెంకటేశం, ఎలుక అనిల్ కుమార్, ఏలేటి మాధవరెడ్డి, జాప బాల్ రెడ్డి, ఒగ్గు రమేశ్ ప్రమానస్వీకారం చేశారు.

వివరాలు 2లో

# నిరాధార ఫిర్యాదులు, తప్పుడు ప్రచారాన్ని ఉపేక్షించం

మొదటిపేజీ తరువాయి

ఈ ఫిర్యాదుపై సంబంధిత అధికారులు సమగ్రంగా విచారణ జరిపి, అవసరమైన వివరాలతో కూడిన నివేదికను లోకాయుక్తకు సమర్పించినట్లు పేర్కొన్నారు.అధికారులు సమర్పించిన నివేదికను పరిశీలించిన అనంతరం, బొబ్బిలి సత్యనారాయణ దాఖలు చేసిన ఫిర్యాదు నిరాధారమైనది, వేధింపులకు ఉద్దేశించినదిగా లోకాయుక్త పేర్కొంటూ 22.12.2025న ఫిర్యాదును కొట్టివేసిందని కలెక్టర్ తెలిపారు. తప్పుడు, నిరాధార ఫిర్యాదు ద్వారా లోకాయుక్త సంస్థ సమయంతో పాటు ప్రభుత్వ అధికారుల విలువైన సమయాన్ని కూడా వృథా చేసినందుకు తెలంగాణ లోకాయుక్త చట్టంలోని సెక్షన్ 13–గా కింద రూ.10,000 జరిమానా విధించినట్లు జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.లోకాయుక్త ఆదేశాల మేరకు రూ.10,000 జరిమానాను రెవెన్యూ రికవరీ చట్టం కింద బొబ్బిలి సత్యనారాయణ నుంచి వసూలు చేసి ముఖ్యమంత్రి సహాయనిధిలో జమ చేయడానికి చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు.ప్రజా సమస్యలపై వాస్తవాధారాలతో ఫిర్యాదులు చేయడాన్ని ప్రభుత్వం స్వాగతిస్తుందని, అయితే వ్యక్తిగత ప్రయోజనాల కోసం లేదా ప్రభుత్వ అధికారులను అప్రతిష్ఠపాలు చేయాలనే ఉద్దేశంతో నిరాధార ఆరోపణలు చేయడం, తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేయడం సరికాదని జిల్లా కలెక్టర్ అన్నారు.అధికారులపై తప్పుడు వార్తలు, నిరాధార ఆరోపణలు వ్యాప్తి చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ఎవరినీ ఉపేక్షించబోమని, అలాంటి చర్యలకు పాల్పడే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు.

## కొలువుతీరిన నూతన పి ఏ సి ఎస్ పాలకవర్గం ముఖ్య అతిథిగా హాజరైన

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ సహకార సంఘాలు రైతులకు వెన్నుదన్నుగా నిలవాలన్నారు. రైతులకు సకాలంలో రుణాలు, ఎరువులు, విత్తనాలు అందేలా చూడటమే పాలకవర్గాల ప్రధాన బాధ్యత అని ఆయన గుర్తు చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నదని, సన్న బియ్యం పంపిణీ, రుణమాఫీ, రైతు భరోసా వంటి పథకాలు ప్యాక్స్‌ల ద్వారానే రైతులకు అందుతున్నాయన్నారు. రైతులకు ప్యాక్స్ లు వెన్నుదన్నుగా నిలవాలి పారదర్శకంగా వ్యవహరించి సంఘాన్ని ఆదర్శంగా నిలబెట్టాలి. అవినీతికి తావు లేకుండా, రైతు సమస్యలను స్వయంగా తెలుసుకుని పరిష్కరించేలా పని చేయాలి" అని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. సహకార సంఘాలు రాజకీయాలకు అతీతంగా రైతుల ప్రయోజనాల కోసం పనిచేసినప్పుడే వాటి లక్ష్యం నెరవేరుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. నూతన పాలకవర్గ సభ్యులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ సంఘాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించాలని ఆకాంక్షించారు. ప్యాక్స్ చైర్మన్ ఊట్కూరి వెంకట రమణారెడ్డి మాట్లాడుతూ రైతులకు అండగా ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పాటుపడతానన్నారు. రైతుల నమ్మకాన్ని వమ్ము చేయనని ఆయన స్పష్టం చేశారు. చైర్మన్ గా అవకాశం కల్పించిన ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లికి, ప్రభుత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి ఇల్లంతకుంత సర్పంచ్ మామిడి రాజు గుడిసె ఐలయ్య మార్కెట్ కమిటీ చైర్మన్ చైతన్య మహేందర్ రెడ్డి వివిధ గ్రామాల సర్పంచ్ లు కాంగ్రెస్ నాయకులు పాల్గన్నారు.

## వేములవాడపట్టణములో ఘనంగాతిరంగా కార్యక్రమం

మొదటిపేజీ తరువాయి



కుల, మత, జాతి భేదాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ గర్వంగా ఎత్తిపట్టాల్సింది మన భారతదేశ జాతీయ జెండా" అని అన్నారు.దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ తెలంగాణ ప్రాంతానికి విమోచనం ఆలస్యంగా లభించడం బాధాకరమైన చారిత్రక వాస్తవమని ఆయన గుర్తు చేశారు. ప్రతి ఒక్కరూ తమ ఇళ్లపై జాతీయ జెండాను ఎగురవేసి దేశభక్తిని చాటాలని పిలుపునిచ్చారు.అంతకుముందు జిల్లా కేంద్రంలో జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి ఆధ్వర్యంలో నిర్వహించిన తిరంగా ర్యాలీలో వేములవాడ నుంచి పెద్ద సంఖ్యలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, కౌన్సిలర్,కుమ్మరి. శంకర్, కొండ్లెపు.ముత్యం, వంగల. శీను, మైలారం.శ్రీను, సిరికొండ.శ్రీనివాస్, రేగుల సంతోష్ బాబు, రేగుల.శ్రీకాంత్, మామిళ్ల. లక్ష్మీరాజ్యం, పిన్నింటి. హనుమన్లు, బిల్ల. కృష్ణాహరి, గుడిసె.మనోజ్, కటకం.శ్రీనివాస్, వివేక్ రెడ్డి, డాక్టర్ వెంకన్న, నామాల. శేఖర్, పల్లెపు.లక్ష్మణ్, జగన్నాథం, శీను, సాయికృష్ణ, హరీష్,తదితరులు పాల్గొన్నారు.జాతీయ జెండా మన గర్వం దేశభక్తి మన బాధ్యత అనే సందేశంతో కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగింది.

# బీజేపీ దళితులను అవమానిస్తుంది

మొదటిపేజీ తరువాయి

ఉత్తరాఖండ్‌లోని హల్ద్వానీ రాంలీలా మైదానంలో జరిగిన ఈ ఘటనపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.హల్ద్వానీలోని రాంలీలా మైదానంలో ఇటీవల కాంగ్రెస్ నిర్వహించిన విజయ్ శంఖనాద్ సభలో కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రసంగించారు. అయితే ఆయన ప్రసంగించిన రెండు రోజుల అనంతరం శ్రీరామ్ సేనకు చెందిన కార్యకర్తలు అదే వేదిక వద్ద శుద్ధీకరణ హవనం చేయడం తీవ్ర అభ్యంతరకరమని ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు.మల్లికార్జున ఖర్గే దళిత సమాజానికి చెందిన జాతీయ స్థాయి నాయకుడు ఆయన ప్రసంగించిన ప్రదేశాన్ని శుద్ధి చేయాల్సిన అవసరం ఏమొచ్చింది? ఒక వ్యక్తి కులం ఆధారంగా ఆయన మాట్లాడిన వేదికను అపవిత్రంగా భావించడం ఏ విధమైన సామాజిక న్యాయం? అని ప్రశ్నించారు.దేశ రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమాన హక్కులు, గౌరవం కల్పించిందని, కులం పేరుతో ఒకరిని తక్కువగా చూడటం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు. ప్రజాస్వామ్యంలో రాజకీయ అభిప్రాయాలు వేరుగా ఉండవచ్చని, కానీ కులం, మతం పేరుతో వ్యక్తుల గౌరవాన్ని కించపరచడం మాత్రం ఆమోదయోగ్యం కాదన్నారు.బీజేపీ, దాని అనుబంధ సంస్థలు మతం పేరుతో ప్రజలను విభజించే ప్రయత్నాలు చేస్తున్నాయని విప్ ఆరోపించారు. రాజకీయంగా ప్రత్యర్థులపై విమర్శలు చేయడం ప్రజాస్వామ్యంలో సహజమేనని, అయితే కులాల మధ్య విద్వేషాలు పెంచే విధంగా వ్యవహరించడం దేశ సమైక్యతకు ప్రమాదకరమని అన్నారు.రామలీలా మైదానం ఏ ఒక్క పార్టీకి చెందిన ప్రదేశం కాదని, వివిధ రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు తమ కార్యక్రమాలు నిర్వహించుకునే ప్రజా వేదిక అని గుర్తు చేశారు. అలాంటి ప్రదేశంలో ఒక నాయకుడు ప్రసంగించినందుకు అనంతరం శుద్ధీకరణ కార్యక్రమం నిర్వహించడం ద్వారా సమాజానికి ఎలాంటి సందేశం ఇస్తున్నారని ఆయన ప్రశ్నించారు.కాంగ్రెస్ పార్టీ మానవత్వం, సమానత్వం, సామాజిక న్యాయం, సోదరభావం వంటి రాజ్యాంగ విలువలను విశ్వసిస్తుందని విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. మహాత్మా గాంధీ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వంటి మహనీయులు కలలు కన్న సమానత్వ సమాజ నిర్మాణమే కాంగ్రెస్ లక్ష్యమని పేర్కొన్నారు.కులం, మతం, ప్రాంతం పేరుతో ప్రజల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నాలను ప్రతి ఒక్కరూ ఖండించాలని ఆయన పిలుపునిచ్చారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం, పోలీసు యంత్రాంగం కఠిన చర్యలు తీసుకోవాలని, ఘటనకు బాధ్యులైన వారిపై చట్టపరమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

# నర్మాల ప్రాజెక్టును సంరక్షించాలి..



## - యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలి: సీపీఐ నాయకులు చాడ వెంకటరెడ్డి




**గంభీరావుపేట ఆగస్టు 14 (ప్రజా జ్యోతి ):**

గంభీరావుపేట,ముస్తాబాద్ మండలాలకు జీవనాడిగా ఉన్న నర్మాల ప్రాజెక్టును ప్రభుత్వం వెంటనే పునరుద్ధరించాలని సీపీఐ నాయకుడు చాడ వెంకటరెడ్డి శుక్రవారం డిమాండ్ చేశారు.నర్మాల ప్రాజెక్టు 1946 నుంచి 1951 మధ్య నిర్మాణం పూర్తైందని, 70 నుంచి 75 ఏళ్ల కాలంలో ప్రాజెక్టు పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం మిషన్ కాకతీయ పేరుతో చెరువుల పూడికతీత చేపట్టామని ప్రకటించినప్పటికీ, నర్మాల ప్రాజెక్టులో ఇప్పటికీ భారీగా పూడిక పేరుకుపోయిందని విమర్శించారు.ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడిచినా పరిస్థితిలో మార్పు కనిపించడం లేదని అన్నారు. 2.2 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యం ఉన్న ప్రాజెక్టు ప్రస్తుతం పూడిక కారణంగా కేవలం 1.2 టీఎంసీలకే పరిమితమైందని తెలిపారు. ప్రాజెక్టులో పేరుకుపోయిన పూడికను పూర్తిగా తొలగించి, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో మరమ్మతులు చేపట్టాలని కోరారు. నర్మాల ప్రాజెక్టును పర్యాటక కేంద్రంగా కూడా అభివృద్ధి చేసే అవకాశాలు ఉన్నాయని, అందుకోసం ప్రభుత్వం రూ.500 కోట్లు కేటాయించి సమగ్ర అభివృద్ధి పనులు చేపట్టాలని సూచించారు.ఈ అంశంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో పాటు సంబంధిత అధికారులను కలిసి వినతిపత్రం అందజేస్తామని తెలిపారు.కాళేశ్వరం ప్రాజెక్టు 9వ ప్యాకేజీ పనులను కూడా ప్రభుత్వం తక్షణమే పూర్తి చేయాలని చాడ వెంకటరెడ్డి డిమాండ్ చేశారు.నర్మాల ప్రాజెక్టును కాపాడేందుకు సీపీఐ కంకణం కట్టుకుందని, ప్రాణం ఉన్నంత వరకు ఈ సమస్యపై పోరాటం కొనసాగిస్తామని చాడ వెంకటరెడ్డి స్పష్టం చేశారు.

---



# 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా - బిఎస్ఎన్ఎల్ ప్రత్యేక ఆఫర్లు

**కరీంనగర్ టౌన్ ఆగస్టు 14( ప్రజా జ్యోతి )**



స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కరీంనగర్ బిఎస్ఎన్ఎల్ ఆపరేషనల్ ఏరియా ఆధ్వర్యంలో టెలిఫోన్ భవన్‌లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీజీఎం పొన్నం అజయ్ బిఎస్ఎన్ఎల్ ప్రత్యేక ఆఫర్లు, డిజిటల్ కనెక్టివిటీ కార్యక్రమాలను వివరించారు.₹1కే కొత్త సిమ్ : ఫ్రీడమ్ 2.0 ఆఫర్‌లో భాగంగా కొత్త వినియోగదారులకు ₹1కే సిమ్ , రోజుకు 1 జీబి డేటా, అపరిమిత కాల్స్, 100 ఎస్ఎంఎస్‌లు, 24 రోజుల వ్యాలిడిటీ లభిస్తాయి. ఈ ఆఫర్ నెలరోజులు అందుబాటులో ఉంటుంది. అని పేర్కొన్నారు₹2,399 ప్లాన్‌పై 412 రోజుల వ్యాలిడిటీ: సాధారణ 365 రోజులకు బదులుగా 412 రోజుల వ్యాలిడిటీతో పాటు రోజుకు 2+దీ డేటా, అపరిమిత కాల్స్, 100 ఎస్ఎంఎస్‌లు అందిస్తారు. తొలి ఆరు నెలలు ₹1,111కే అందిస్తున్నారు. 200 వీఎజూం వేగంతో 5,000+దీ డేటా, అనంతరం 10 వీఎజూం వేగం, 12 ఎస్ఎంఎస్ ప్లాట్‌ఫారాలు ఇందులో ఉన్నాయి.అలాగే బిఎస్ఎన్ఎల్ శాటిలైట్ ఫోన్ సేవలు రక్షణ, విపత్తు నిర్వహణ, మారుమూల ప్రాంతాలు, సముద్ర, అత్యవసర కమ్యూనికేషన్ అవసరాలకు ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. డిజిటల్ భారత్ నిధి(డి బి ఎన్ ) ద్వారా మారుమూల, గిరిజన,ప్రాంతాల్లో హైస్పీడ్ ఇంటర్నెట్, టెలికాం సేవలను విస్తరిస్తున్నట్లు అజయ్ పేర్కొన్నారు. ప్రజలు బిఎస్ఎన్ఎల్ సేవలను వినియోగించి స్వదేశీ టెలికాం వ్యవస్థ బలోపేతానికి సహకరించాలని ఆయన కోరారు.

# గర్భిణి ఆత్మహత్య

**గంభీరావుపేట, ఆగస్టు 13(ప్రజా జ్యోతి)**



గంభీరావుపేట మండలం ముస్తఫా నగర్ గ్రామంలో బుధవారం రమ్య అని గర్భిణి ఆత్మహత్య చేసుకున్న ఘటన కలకలం రేపింది. బాధితురాలి అన్న అలకుంట శ్రీకాంత్, వడ్డెర కులానికి చెందిన వారు, గంభీరావుపేట పోలీస్ స్టేషన్లో, తన సోదరి బొంతల రమ్యను 2021 సంవత్సరంలో ముస్తఫా నగర్ గ్రామానికి చెందిన బొంతల సురేష్ ,తో వివాహం చేశామని, వారికి ఒక సంతానం ఉంది. ప్రస్తుతం రమ్య తొమ్మిది నెలల గర్భిణిగా ఉన్నట్లు తెలిపారు.ఇటీవల కొన్ని రోజులుగా సురేష్, మౌనిక అనే యువతితో తరచూ మాట్లాడుతున్నాడని కుటుంబ సభ్యులు గమనించారు. ఈ విషయంపై పెద్దల సమక్షంలో ప్రశ్నించగా, ఇకపై ఆమెతో సంబంధాలు పెట్టుకోనని సురేష్ హామీ ఇచ్చినట్లు తెలిపారు. అయితే ఆ తరువాత కూడా ఈ వ్యవహారం కొనసాగుతూ ఉండడంతో, రమ్యను మానసికంగా వేధించాడని ఫిర్యాదులో పేర్కొన్నారు.దీనివల్ల ఆమె తీవ్ర ఆవేదనకు గురైనట్లు మృతురాలి అన్న శ్రీకాంత్ తెలిపారు. బుధవారం మధ్యాహ్నం సమయంలో రమ్య తన అన్నకు ఫోన్ చేసి, భర్తతో గొడవ జరిగిందని, తీవ్ర ఆందోళనలో ఉన్నట్లు తెలిపిందని పేర్కొన్నారు.గురువారం సాయంత్రం సుమారు 7 గంటల సమయంలో, రమ్య ఇంట్లో సీలింగ్ ఫ్యాన్‌కు నైలాన్ తాడుతో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు సమాచారం అందిందని మృతుని అన్న తెలిపారు. ఈ సంఘటనపై ఎస్సై సిహెచ్. శ్రీకాంత్ మృతురాలి అన్న ఫ్రియాతి మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న అని తెలిపారు.

# మంథని ప్రభుత్వ ఆసుపత్రికి మరో సర్జన్

## - విధుల్లో చేరిన జనరల్ సర్జన్ డాక్టర్ నికీల్ తేజ

మంథని, ఆగస్టు 14 (ప్రజాజ్యోతి):



తెలంగాణ వైద్య విధాన పరిషత్ ద్వారా నూతన నియామకాలలో భాగంగా మంథని ఏరియా ఆసుపత్రిలో మరో ప్రభుత్వ జనరల్ సర్జన్ నియమించినట్లు ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ టీవీ రాజశేఖర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ప్రభుత్వ జనరల్ సర్జన్ డాక్టర్ నికీల్ తేజ విధుల్లో చేరారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ టీవీ రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఐటీ, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవతో జనరల్ సర్జన్ డాక్టర్ నికీల్ తేజ విధుల్లో చేరారని గత కొద్ది రోజుల క్రితం స్త్రీ వైద్య నిపుణురాలు, అనేస్తియా నిపుణురాలు, పిల్లల డాక్టర్లు కూడా ఆసుపత్రిలో నియమితులైనట్లు తెలిపారు. మంథని పట్టణ, పరిసర మండలాల ప్రజలందరూ అవకాశం వినియోగించుకోవాలన్నారు. తరచుగా వచ్చే శస్త్రచికిత్స వ్యాధులు అపెండిసైటిస్, పిత్తాశయంలో రాళ్లు, పిత్తాశయం వాపు, ఇంగ్వైనల్ హెర్నియా/ గజ్జల్లో హెర్నియా, బొడ్డు హెర్నియా, పొట్ట గోడ/ ఇన్సిషనల్ హెర్నియా, పైల్స్/ మొలలు, ఫిషర్/ మలద్వారం చీలిక, ఫిస్టులా/ భగందరం, మలద్వారం చుట్టూ చీము గడ్డ, పైలోనైడల్ సైనస్ హైడ్రోసీల్,రొమ్ములో గడ్డలు, రొమ్ములో చీముగడ్డ, లైపోమా/ కొవ్వు గడ్డ, సెబేషియస్ సిస్ట్/ చర్మం కింద గడ్డ, శరీరంలో చీము గడ్డలు/ అబ్సెస్, డయాబెటిక్ ఫుట్ పుండ్లు, పేగుల అడ్డంకి, పేగుకు రంధ్రం పడటం/ పెరిటోనైటిస్ సంబంధించిన శాస్త్ర చికిత్సలను (లాప్రోస్కోపిక్ సర్జరీలను), మంథని ఏరియా ఆసుపత్రిలో ఒక్క రూపాయి ఖర్చు లేకుండా వైద్యం అందిస్తున్నామని తెలిపారు. ఏమైన సమస్యలు ఉన్నచో సూపరిండెంట్ నీ సంప్రదించాలని రాజశేఖర్ రెడ్డి కోరారు.

# గౌడ యువజన సంఘం ఆర్థిక సహాయం

చొప్పదండి, ఆగస్టు 14 (ప్రజాజ్యోతి):

చొప్పదండి పట్టణానికి చెందిన గౌడ కులస్తుడు బత్తిని రవి అనారోగ్యంతో మృతి చెందారు. శుక్రవారం గౌడ యువజన సంఘం సభ్యులు వారి కుటుంబాన్ని పరామర్శించి 5 వేలు రూపాయిలు ఆర్థిక సహాయం తో పాటు ఎస్ కే పౌల్ట్రీ యజమాని బత్తిని కర్ణాకర్ ఇచ్చిన 25 కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో పుదరి మధు, బూరుగు నరేష్,బత్తిని ప్రవీణ్, బట్టు నరేష్, బత్తిని ప్రశాంత్, బత్తిని శ్రీను,రాజేందర్ లు పాల్గొన్నారు.



# రేకుర్తిలోని విజన్ హై స్కూల్ లో ఘనంగా స్టూడెంట్ కౌన్సిల్ సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవం

## - విజన్ హై స్కూల్ కరస్పాండెంట్ సిరిపురం ప్రసాద్






కొత్తపల్లి/ఆగస్టు 14 (ప్రజా జ్యోతి)

: ఈ రోజు కరీంనగర్ లోని విజన్ హై స్కూల్ లో ఈ మధ్య నిర్వహించిన స్టూడెంట్ కౌన్సిల్ ఎన్నికలలో గెలుపొందిన వారిచే ప్రమాణ స్వీకారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల కరస్పాండెంట్ సిరిపురం ప్రసాద్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అదేవిధంగా కరస్పాండెంట్ మాట్లాడుతూ స్టూడెంట్ కౌన్సిల్ ఎన్నికలలో గెలుపొందిన వారికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, విద్యార్థులందరూ విద్యార్థి దశ నుండే నాయకత్వ లక్షణాలను, క్రమశిక్షణను అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. మొట్టమొదటిసారి మన స్కూల్లో ఎన్నికల నిర్వహించాము. కావున ఎన్నికలలో గెలిచినవారు విద్యార్థులు అందరికీ , భవిష్యత్తులో వచ్చే కమిటీలకు ఆదర్శంగా ఉండేలా పనులు నిర్వహించాలని, స్టూడెంట్ కౌన్సిల్ కమిటీ స్కూల్ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని తెలియజేశారు. ఈ సందర్భంగా స్కూల్ హెడ్ బాయ్, స్కూల్ హెడ్ గర్ల్, స్కూల్ స్పోర్ట్స్ హెడ్ బాయ్ , స్కూల్ స్పోర్ట్స్ హెడ్ గర్ల్, స్కూల్ కల్చరల్ హెడ్ బాయ్ , స్కూల్ కల్చరల్ హెడ్ గర్ల్ మరియు అన్ని విభాగాలలో అసిస్టెంట్ బాయ్స్, గర్ల్స్ చే ప్రమాణస్వీకారం చేయించి బ్యాడ్జ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ సందవేణి వెంకట్ ఇంచార్జ్ ప్రతిభ భారతి, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు ,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# కాత్యాయని ఆస్పత్రి చే ఉచిత కంటి వైద్య శిబిరం

కోనరావుపేట, ఆగస్టు.14(ప్రజాజ్యోతి)



కోనరావుపేట మండలం పల్లిమక్త గ్రామంలో కాత్యాయని ఆసుపత్రిచే ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించి కంటి సమస్యలకు సంబంధించిన వైద్య సలహాలు అందించారు. అవసరమైన వారికి తదుపరి చికిత్సపై సూచనలు చేశారు. ఉచిత కంటి వైద్య శిబిరం లో గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జిన్నా అనూష అనిల్ కుమార్, ఉప సర్పంచ్ వాసం పెల్లి శ్రీనివాస్, వార్డు సభ్యులు చిద్రవేణి నరేష్, పాల్గొన్నారు.

# 9వ వార్డులో కోతులను పట్టించి ఆహారం అందించిన మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్

**మంథని, ఆగస్టు 14 (ప్రజాజ్యోతి):**

మంథని మున్సిపాలిటీ పరిధిలో కోతుల బెడద కారణంగా ప్రజలు అనేక రకాల ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం పాలకవర్గం దృష్టికి రావడంతో, తక్షణమే స్పందించి కోతులను పట్టించే చర్యలు చేపట్టారు. మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డులో కోతులను పట్టించడం జరిగింది. పట్టుకున్న కోతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా వాటికి ఆహారం అందజేశారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా చైర్మన్ శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మారుపాక రవి కిరణ్, లోకే రాధాకిషన్ లు పాల్గొన్నారు.



# గాయత్రి జూనియర్ కళాశాల స్వాగతోత్సవ వేడుకలు

**పెద్దపల్లి ప్రతినిధి ఆగస్టు 14 ప్రజా జ్యోతి:**

పెద్దపల్లిలోని గాయత్రి జూనియర్ కళాశాల నూతన విద్యార్థుల స్వాగతోత్సవ వేడుకలు రంగంపల్లిలోని గోల్డెన్ తులిప్ ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు ఆత్మీయ స్వాగతం పలుకుతూ నిర్వహించిన ఈ కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ అల్లంకి శ్రీనివాస్ జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు జీవితంలో స్పష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించుకుని, దానిని సాధించే దిశగా నిరంతరం కృషి చేయాలని సూచించారు. ప్రతి మార్కు ఎంతో విలువైనదని, విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి తల్లిదండ్రులకు, కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.గాయత్రి విద్యానికేతన్ కరస్పాండెంట్ రజనీ దేవి మాట్లాడుతూ విద్యార్థులు తాము నిర్దేశించుకున్న లక్ష్యాలను చేరుకునే వరకు పట్టుదలతో ముందుకు సాగాలని, కష్టాలను అధిగమిస్తూ విజయాన్ని సాధించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గాయత్రి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సురేష్, అధ్యాపక బృందం పాల్గొన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, ముఖ్యంగా నృత్య ప్రదర్శనలు, వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థుల ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి.




# హర్ ఘర్ తిరంగా ర్యాలీలో బీజేపీ వేములవాడ రూరల్ మండల నాయకుల సందడి

## - ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలి: జక్కుల. తిరుపతి



**వేములవాడ,ఆగస్టు,14:ప్రజాజ్యోతి.**

వేములవాడ రూరల్ మండల అధ్యక్షుడు బూరుగు. పరమేష్ ఆధ్వర్యంలో స్వతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా బీజేపీ జిల్లా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన హర్ ఘర్ తిరంగా ర్యాలీలో వేములవాడ రూరల్ మండల బీజేపీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా కౌన్సిల్ సభ్యులు జక్కుల తిరుపతి మాట్లాడుతూ.. జాతి ఐక్యతను చాటే విధంగా ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయాలని ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారని తెలిపారు. దేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో మహనీయులు చేసిన త్యాగాలను స్మరించుకుంటూ జాతీయ భావాన్ని ప్రతి ఒక్కరిలో పెంపొందించుకోవాలని అన్నారు.ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో భారత్ ప్రపంచ వేదికపై ప్రత్యేక గుర్తింపు సాధిస్తోందని, దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోందని జక్కుల తిరుపతి పేర్కొన్నారు. దేశ ఐక్యత, సమగ్రతను కాపాడుతూ భవిష్యత్తులో మరిన్ని కొత్త ఆవిష్కరణలు, అభివృద్ధి కార్యక్రమాలతో భారత్




ముందుకు సాగుతుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో వేములవాడ రూరల్ మండల బీజేపీ నాయకులు, కార్యకర్తలు మంద. రాజేందర్ గౌడ్,గోపు. ప్రవీణ్,జంగం.వంశీ, తదితరులు పాల్గొన్నారు.

# తాటిచెట్టుపై నుంచి పడి గీత కార్మికుడికి తీవ్ర గాయాలు

**సుల్తానాబాద్, ఆగస్టు 14:( ప్రజా జ్యోతి)**

సుగ్లాంపల్లిలో తాటిచెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు కిందపడటంతో సుల్తానాబాద్‌కు చెందిన గీత కార్మికుడు అంతటి శ్రీనివాస్ తీవ్రంగా గాయపడ్డాడు. ఈ నెల 1న జరిగిన ప్రమాదంలో నడుముకు తీవ్ర గాయాలయ్యాయి. దీంతో 13 రోజులుగా పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. గౌడ సంఘం నాయకులు గీత కార్మికులు పలువురు శ్రీనివాస్‌ను పరామర్శించారు. బాధితుడి కుటుంబాన్ని ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు.



# ప్రతి గ్రామం, వార్డులో తాగునీటి సమస్యలను గుర్తించి పరిష్కరించాలి

## - జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తాగునీటి నాణ్యతను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలి

**పెద్దపల్లి ప్రతినిధి ఆగస్టు 14 ప్రజా జ్యోతి;**

గ్రామాలు, వార్డుల్లో తాగునీటి సరఫరాకు సంబంధించిన సమస్యలను క్షేత్రస్థాయిలోనే గుర్తించి, వాటి పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రజలకు తాగునీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఈ సమావేశంలో మిషన్ భగీరథ ఇంట్రా ఈఈ గంగాధర శ్రీనివాస్,మిషన్ భగీరథ గ్రిడ్ ఈఈ పూర్ణచందర్, ఏఈ లు,సంబంధిత అధికారులు తదితరులు ,పాల్గొన్నారు.





# ఆయిల్‌పామ్ సాగుతో అధిక ఆదాయం

## - జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమల అధికారి గడ్డం శ్యాం ప్రసాద్ భరోసా

**పెద్దపల్లి ప్రతినిధి, ఆగస్టు 14, ప్రజా జ్యోతి:**

పెద్దపల్లి మండలంలోని ఆయిల్‌పామ్ తోటలను జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమల అధికారి గడ్డం శ్యామ్ ప్రసాద్ శుక్రవారం సందర్శించి, రెండో మరియు మూడో సంవత్సరం ఆయిల్‌పామ్ తోటలను పరిశీలించారు. రైతులతో మాట్లాడి తోటల నిర్వహణ, ఎరువుల వినియోగం, నీటి యాజమాన్యం తదితర అంశాలపై సాంకేతిక సూచనలు అందించారు.ఆయిల్‌పామ్ తోటల్లో సరైన యాజమాన్య పద్ధతులు పాటించడం ద్వారా రాబోయే సంవత్సరాల్లో మరింత మెరుగైన దిగుబడులు, అధిక ఆదాయం. పొందవచ్చని జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమల అధికారి రైతులకు సూచించారు. ఆయిల్‌పామ్ సాగు ద్వారా లభిస్తున్న మంచి ఆదాయంతో రైతులు వరి మరియు ఇతర సంప్రదాయ పంటల నుంచి ప్రత్యామ్నాయంగా ఆయిల్‌పామ్ సాగు వైపు మళ్లుతున్నారని తెలిపారు.తెలంగాణ ప్రభుత్వం ఉద్యానవన శాఖ ద్వారా ఆయిల్‌పామ్ రైతులకు మొక్కలపై సబ్సిడీ, నాలుగు సంవత్సరాల నిర్వహణకు ఆర్థిక సహాయం, డ్రిప్ ఇరిగేషన్‌కు సబ్సిడీ అందిస్తూ పంటల వైవిధ్యీకరణకు ప్రోత్సాహం అందిస్తోందని వివరించారు. ఈ ప్రభుత్వ సహకారాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ప్రస్తుత వాతావరణ మార్పులు, అనిశ్చిత వర్షపాతం వంటి పరిస్థితులను తట్టుకుని దీర్ఘకాలికంగా స్థిరమైన ఆదాయాన్ని అందించగల పంటగా ఆయిల్‌పామ్‌కు ప్రత్యేక ప్రాధాన్యత ఉందని జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమల అధికారి పేర్కొన్నారు. భవిష్యత్తులో ఆయిల్‌పామ్‌కు మంచి మార్కెట్ అవకాశాలు ఉన్నాయని, ఇతర పంటల మాదిరిగా మార్కెట్ గ్లట్ సమస్య తలెత్తే అవకాశం తక్కువగా ఉంటుందని తెలిపారు.ప్రకృతి వైపరీత్యాలు, కోతులు మరియు అడవి పందుల బెడద, దొంగతనాలు, మధ్యవర్తుల సమస్యలు వంటి అనేక ఇబ్బందులను అధిగమించేందుకు ఆయిల్‌పామ్ సాగు రైతులకు అనుకూలంగా ఉంటుందని తెలిపారు. ఆయిల్‌పామ్ సాగులో ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలు, మార్కెట్ అవకాశాలు, దీర్ఘకాలిక ఆదాయాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.పెద్దపల్లి జిల్లాలోని రైతులందరూ ఎటువంటి సందేహాలు, సంకోచాలు లేకుండా ఆయిల్‌పామ్ సాగును చేపట్టి పంటల వైవిధ్యీకరణలో భాగస్వాములు కావాలని జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమల అధికారి గడ్డం శ్యామ్ ప్రసాద్ కోరారు. రైతులకు అవసరమైన సాంకేతిక మార్గదర్శకాలను ఉద్యానవన శాఖ అధికారులు నిరంతరం అందిస్తూ, ఆయిల్‌పామ్ సాగులో రైతులకు అండగా ఉంటారని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో హెచ్ ఈ ఓ రాముతో పాటు ఆయిల్‌పామ్ రైతులు పాల్గొన్నారు.

# వీరే ఉత్తమ ఉద్యోగులు

**పెద్దపల్లి :ఆగస్టు 14, ప్రజా జ్యోతి:**



(A Government Company)

RAMAGUNDAM -3 & ADRIYALA PROJECT AREA

Details of Best Workmen from RG-3 & APA to be honored on the eve of Independence Day 15.08.2026

| Award | Name | EC No. | Designation | Place |
|---|---|---|---|---|
| Best Employee (Central Function) | Sri Ashish Kumar Sanu | EC No. 2918893 | Drill Operator | OC-1, RG-3 |
| Best Employee (Central Function) | Sri Jeedula Rajkumar | EC No. 1600308 | MULTI JOB WORKER | ALP, APA |
| Best Employee | Sri Naredla Srinivasa Rao | EC No. 1407132 | Electician | OC-1, RG-3 |
| Best Employee | Sri Kothuri Ramesh | EC No. 1605269 | General Assistant | OC-1, RG-3 |
| Best Employee | Sri K Srinivas | EC No. 514384 | Foreman I/C(Ele) | OC-1 CHP, RG-3 |
| Best Employee | Sri Madderla Narsingam | EC No. 2908246 | EP Fitter | OC-2, RG-3 |
| Best Employee | Sri Ponaganti Surender | EC No. 2916312 | Drill Operator | OC-2, RG-3 |
| Best Employee | Sri Nelli Harish | EC No. 1603152 | SDL/LHD OPERATOR | ALP, APA |
| Best Employee | Sri Gadidesi Shankar | EC No. 371485 | Fitter | ALP, APA |

సింగరేణి 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలకు చెందిన పలువురు ఉద్యోగులు ఉత్తమ ఉద్యోగుల పురస్కారాలకు ఎంపికయ్యారు. విధి నిర్వహణలో ప్రతిభ, అంకితభావం కనబరిచిన ఉద్యోగులను సంస్థ స్థాయితో పాటు ఏరియా స్థాయిలో సత్కరించనున్నారు. సింగరేణి ప్రధాన వేడుకలు కొత్తగూడెంలోని ప్రకాశం స్టేడియంలో జరగనున్నాయి. ఈ కార్యక్రమంలో సంస్థ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి ఐఏఎస్ చేతుల మీదుగా సంస్థ స్థాయి ఉత్తమ ఉద్యోగులకు పురస్కారాలు అందజేయనున్నారు. రామగుండం-3 ఏరియాలోని ఓసీపీ-1 ఉపరితల గనిలో డ్రిల్ ఆపరేటర్‌గా పనిచేస్తున్న ఆశిష్ కుమార్ సాను, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలోని ఏఎల్‌పీ గనిలో మల్టీ జాబ్ వర్కర్‌గా పనిచేస్తున్న జీదుల రాజ్ కుమార్ ఈ గౌరవానికి ఎంపికయ్యారు. అదేవిధంగా సెంటినరీ కాలనీలోని జీఎం కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించనున్న ఏరియా స్థాయి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఉత్తమ ఉద్యోగులకు పురస్కారాలు అందించనున్నారు. రామగుండం-3 ఏరియా జీఎం సుంకర మధుసూదన్, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జీఎం కొలిపాక నాగేశ్వరరావు చేతుల మీదుగా ఈ అవార్డులు ప్రదానం చేయనున్నారు. రామగుండం-3 ఏరియా నుంచి ఓసీపీ-1లో ఎలక్ట్రిషియన్‌గా పనిచేస్తున్న నరేడ్ల శ్రీనివాసరావు, జనరల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న కొత్తూరి రమేష్, ఓసీపీ-2లో ఈపీ ఫిట్టర్‌గా పనిచేస్తున్న మద్దెర్ల నర్సింగం, డ్రిల్ ఆపరేటర్‌గా పనిచేస్తున్న పొనగంటి సురేందర్ ఎంపికయ్యారు. అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా నుంచి ఏఎల్‌పీ గనిలో ఎస్‌డీఎల్/ఎల్‌హెచ్‌డీ ఆపరేటర్‌గా పనిచేస్తున్న నెల్లి హరీష్, ఫిట్టర్‌గా పనిచేస్తున్న జి. శంకర్, సీహెచ్‌పీలో ఇన్‌చార్జ్ ఫోర్‌మెన్ ఎలక్ట్రికల్‌గా విధులు నిర్వహిస్తున్న కె. శ్రీనివాస్ ఉత్తమ ఉద్యోగులుగా ఎంపికయ్యారు. సింగరేణి సంస్థలో విధి నిర్వహణలో ప్రతిభ కనబరుస్తున్న ఉద్యోగులను గుర్తించి ప్రోత్సహించడంలో భాగంగానే ఈ పురస్కారాలను అందిస్తున్నట్లు అధికారులు తెలిపారు. అవార్డులకు ఎంపికైన ఉద్యోగులను జీఎంలతో పాటు పలువురు అధికారులు, సహచర ఉద్యోగులు అభినందించారు.



# హెచ్‌పీవీపై అవగాహన..

## విద్యార్థులకు వ్యాక్సినేషన్

**కొడిమ్యాల,ఆగస్ట్ 14,(ప్రజాజ్యోతి):**

మండలం నాచుపల్లి గ్రామంలోని పల్లెదవాఖానాలో హెచ్‌పీవీ వ్యాక్సిన్‌పై విద్యార్థులకు అవగాహన నిర్వహించారు. హెల్త్ సూపర్‌వైజర్ వెంకట నర్సమ్మ హెచ్‌పీవీ వైరస్ వల్ల వచ్చే సమస్యలు, వ్యాక్సిన్ ప్రాధాన్యం, ఆరోగ్య పరిరక్షణలో దాని ఉపయోగాలను విద్యార్థులకు వివరించారు. వ్యాధుల నివారణకు ముందస్తు టీకాలు ఎంతో కీలకమని సూచించారు. అనంతరం అర్హులైన విద్యార్థులకు హెచ్‌పీవీ వ్యాక్సిన్ వేశారు. కార్యక్రమంలో ఏఎన్‌ఎం శకుంతల, ఆశా కార్యకర్తలు వర్ష, మమత,హైమావతి పాల్గొన్నారు.

# విగ్రహాల తయారీ కేంద్రాలను పరిశీలించిన మున్సిపల్ అధికారి కార్పొరేటర్

తిమ్మాపూర్,ఆగస్టు 14 (ప్రజాజ్యోతి )




కరీంనగర్ జిల్లా అల్గునూర్ పరిధిలో 8వ డివిజన్ దుర్గమ్మ గడ్డలో గల వినాయక విగ్రహాల తయారీ కేంద్రాలను మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారి తో డివిజన్ కార్పొరేటర్ కాల్వ మల్లేశం పరిశీలించరు,ప్రజల నుంచి ఫిర్యాదులు రావడంతో పరిశీలించగా రోజుకు రెండు ట్రాక్టర్ ల చెత్త,డ్రైనేజీ వ్యవస్థ ముగ్గురు మున్సిపల్ సిబ్బంది.అస్తవ్యస్తంగా ఉండడం ఒక షెడ్ కు ఇరవై మంది నివసిస్తున్నారు. ఓపెన్ డ్రైనేజీ వల్ల రహదారిపైకి వస్తున్న నీళ్లు. షెడ్డు కు కరెంటు దాదాపు 30 నుండి 35 లైట్లు, పెయింట్ మెషిన్లు కులార్లు,ఫ్యాన్లు వల్ల డివిజన్ లో కరెంట్ లో ఓల్టేజీ ప్రాబ్లం వస్తుందనీ తెలిపారు బహిరంగ మల మూత్ర విసర్జనలు చేయడం మున్సిపల్ నల్లల్లు డెరెక్ట్ నీళ్లు వాడుకుంటున్నారు, విక్రయాల తయారీలో వాడే రసాయనల వల్ల ప్రజలు అనారోగ్య పాలవుతున్నరని వినాయక షెడ్లకు ఎలాంటి పర్మిషన్ టాక్స్ లేకుండా ఉపయోగిస్తున్నారు, వీళ్ల వల్ల అలుగునూర్ ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ డివిజన్ అధ్యక్షులు సల్ల మహేందర్, యూత్ అధ్యక్షుడు దీపక్, దాసం కమలాకర్, సిల్ల పరశురాములు, లంక రవి, ముత్తమల్ల నిఖిల్, సిరిసిల్ల శ్రీనివాస్, ఎడ్ల రాజు ,తోర్తి ప్రశాంత్, మనోహర్, కార్పొరేషన్ సిబ్బంది తదితరులు పాల్గొనారు.

# మంథని మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఐలి ప్రసాద్

## - పార్టీ బలోపేతానికి చేసిన కృషిని గుర్తించిన అధిష్టానం

## - మరోసారి అవకాశం

మంథని, ఆగస్టు 14 (ప్రజాజ్యోతి):



మంథని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఐలి ప్రసాద్ రెండోసారి ఎన్నికయ్యారు. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీనుబాబు ఆదేశాల మేరకు ఆయనకు మరోసారి మండల అధ్యక్ష బాధ్యతలు అప్పగించారు. కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షంలో ఉన్న సమయంలో పార్టీ కార్యక్రమాలను ముందుండి నిర్వహిస్తూ నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేస్తూ పార్టీ బలోపేతానికి ఐలి ప్రసాద్ కృషి చేశారని పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ పార్టీ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహిస్తున్నారని తెలిపారు.ప్రతిపక్షంలో ఉన్నప్పటి నుంచి పార్టీ కోసం ఆయన చేసిన కృషిని ప్రస్తుతం పార్టీ బలోపేతానికి అందిస్తున్న సేవలను అధిష్టానం గుర్తించి మరోసారి అవకాశం కల్పించినట్లు నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా ఐలి ప్రసాద్ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీనుబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. తనపై మరోసారి నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించినందుకు ఐలి ప్రసాద్ ధన్యవాదాలు చెప్పారు. అధిష్టానం తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ మంథని మండలంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు.ఐలి ప్రసాద్‌కు రెండోసారి మండల అధ్యక్ష బాధ్యతలు దక్కడంతో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

---

# దోచుకున్న చరిత్ర టిఆర్ఎస్ది



## - అభివృద్ధి చేస్తున్న చరిత్ర కాంగ్రెస్ది. శిలాఫల్కం గడ్డకూర్చడం రాజకీయ డ్రామా.

## - కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గా జన వేణ సదయ్య.

కాల్వ శ్రీరాంపూర్ ఆగస్టు 14 ప్రజా జ్యోతి

ఇసుక మట్టి మిల్లర్ల వద్ద డబ్బులు దోసుకున్న చరిత్ర టిఆర్ఎస్ పార్టీది అయితే అభివృద్ధి చేయడం కాంగ్రెస్ పార్టీ చరిత్ర అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గా జన వేణి సదయ్య విమర్శించారు. కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని గంగారం గ్రామంలో శుక్రవారం రోజున ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ. శిలాఫలకం కూర్చడాన్ని రాజకీయం చేయడం తగదన్నారు. బ్రిడ్జి నిర్మాణానికి 93 లక్షల నిధులు మంజూరు చేయించి పూర్తిచేసిన ఘనత ప్రభుత్వ విప్పు చింతకుంట విజయరమణ రావు గారికే దక్కిందని అన్నారు. గత బిఆర్ఎస్ పాలనలో 10 సంవత్సరాలుగా చేయలేని అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం ఆయంలో రెండున్నర సంవత్సరాల కె అభివృద్ధి అంటే ఏంటో చూపించామని అన్నారు. శిలాఫల్కం గద్దకూర్చడాన్ని రాజకీయం చేయడం తగదన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ చదువు రామచంద్రారెడ్డి. సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు బంగారి రమేష్ .మాజీ సర్పంచ్ మాదాసి సతీష్. మాజీ ఎంపీటీసీ పొట్యాల మొండయ్య .కాంగ్రెస్ పార్టీ నాయకులు రేకుల రఘు. రమేష్ .తదితరులు ఉన్నారు.

# శ్రీ వైద్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో దివ్యాంగుడికి కృత్రిమ కాళ్లు పంపిణీ

మంథని, ఆగస్టు 14 (ప్రజాజ్యోతి):

సమాజంలోని దివ్యాంగులకు, నిరుపేదలకు ఉచితంగా కృత్రిమ కాళ్లు పంపిణీ చేసే బృహత్తర కార్యక్రమం శ్రీ వైద్య ఫౌండేషన్ చైర్మన్ బుద్ధార్థి సతీష్ కుమార్ ఆధ్వర్యంలో కొనసాగుతోంది. ఇందులో భాగంగా జయశంకర్‌భూపాల్ పల్లి జిల్లా మల్హార్ రావు మండలం చిన్న తుండ్ల గ్రామానికి చెందిన వెంకటేష్ కృత్రిమ కాలును శుక్రవారం అందించారు.గతంలో నడవడానికి తీవ్ర ఇబ్బందులు పడుతూ వాకర్ సహాయంతో మాత్రమే వెంకటేష్ కదలగలిగాడు. శ్రీ వైద్య ఫౌండేషన్ అందించిన కృత్రిమ కాలు ద్వారా ప్రస్తుతం వెంకటేష్ విజయవంతంగా సొంతంగా నడవగలుగుతున్నాడు. మానవత్వంతో సేవ చేస్తూ, ఎందరో జీవితాల్లో వెలుగులు నింపుతూ నాకు ఉచితంగా కృత్రిమ కాలు అందించి మళ్లీ నా కాళ్లపై నేను నిలబడేలా చేసిన శ్రీ వైద్య ఫౌండేషన్ చైర్మన్ బుద్ధార్థి సతీష్ కుమార్ కు, వైద్య ఫౌండేషన్ బృందానికి ఈ సందర్భంగా వెంకటేష్ ధన్యవాదాలు తెలిపాడు.



# విద్యార్థులకు స్పోర్ట్స్ యూనిఫాంల బహుకరణ దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన విద్యార్థులు...

ధర్మారం,ఆగస్టు14(ప్రజా జ్యోతి న్యూస్):

మండలంలోని ధర్మారం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనుమండ్ల షీలా ఆధ్వర్యంలో ఉన్నత స్థానాల్లో స్థిరపడిన బంధువులు,పూర్వ విద్యార్థుల సహకారంతో రూ.1.20 లక్షలతో స్పోర్ట్స్ యూనిఫాంలు కొనుగోలు చేయగా,నర్సింగాపూర్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్‌లను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి దాతగా అందించిన డ్రెస్‌లను ఎంఈఓ ప్రభాకర్,సర్పంచ్ బి.కొమరయ్య చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు.విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తి,ఆరోగ్యం, శారీరక అభివృద్ధికి స్పోర్ట్స్ డ్రెస్‌లు ఉపయోగపడతాయని పలువురు పేర్కొన్నారు. దాతలకు విద్యార్థులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్‌పర్సన్ కనకం సునీత,ఉపాధ్యాయులు మాలతి, వనపర్తి అంజయ్య, శ్రీనివాస్,వెంకటేశ్వర్లు,రాజ నరసయ్య, స్వాతి తదితరులు పాల్గొన్నారు.






# జిల్లాలో ఎరువులకు కొరత లేదు

## - జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఎరువుల సరఫరా తదితర అంశాలపై వివిధ శాఖల అధికారులతో - జిల్లా కలెక్టర్ సమీక్ష

రాజన్న సిరిసిల్ల ప్రతినిధి ఆగస్టు -14 (ప్రజాజ్యోతి)




జిల్లాలో పంటల సాగు కోసం ఎరువుల కొరత లేదని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు.జిల్లాలో ఎరువుల సరఫరా, నిర్వహణ తదితర అంశాలపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ శుక్రవారం అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, మార్క్ ఫెడ్, మార్కెటింగ్, సహకార శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ, వ్యవసాయ శాఖ అధికారితో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు.జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. జిల్లాలో సాగుకు కావాల్సిన ఎరువులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.జిల్లాలో పంటల సాగుకు అనుగుణంగా కావలసిన అన్ని ఎరువులు ఇక్కడే నిల్వ చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ నిర్ణయించిన ధరకే విక్రయాలు చేయాలని సూచించారు. వ్యవసాయ శాఖ అధికారులు తమ పరిధిలోని అన్ని ఎరువుల షాపుల్లో తనిఖీ చేయాలని సూచించారు. సమావేశంలో డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రకాశ్, జిల్లా సహకార శాఖ అధికారి రామకృష్ణ, మార్క్ ఫెడ్ డీఎం హబీబ్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక రవాణా చేస్తున్న వ్యక్తిపై కేసునమోదు

ఇల్లంతకుంట ఆగస్టు 14 (ప్రజా జ్యోతి)

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని పొత్తూరు గ్రామ శివారు బిక్కవాగు నుండి గురువారం రాత్రి అక్రమంగా ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్న పొత్తూరు గ్రామానికి చెందిన కుంభం శ్రీనివాస్ ను ఇసుక ట్రాక్టర్నుం+ 23 ం ూా47 ను విశ్వసనీయ సమాచారం మేరకు పట్టుకొని.అతనిపై కేసు నమోదు చేసినట్టు ఎస్ ఐ లక్ష్మతి తెలిపారు.

# గాంధీభవన్‌లో గంప వేణుగోపాల్‌కు ఘన సన్మానం

మెట్‌పల్లి, ఆగస్టు 14, ప్రజా జ్యోతి:

పార్టీ సిద్ధాంతాలను గుండెల్లో నింపుకుని, కాంగ్రెస్ జెండాను భుజాన మోస్తూ కష్టకాలంలోనూ పార్టీ కోసం అంకితభావంతో పనిచేస్తున్న గంప వేణుగోపాల్‌ను టీపీసీసీ సంఘటన్ సృజన్ అభియాన్ చైర్మన్‌గా నియమించిన సందర్భంగా గాంధీభవన్‌లో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మెట్‌పల్లి మండలం వేంపేట్ గ్రామ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ కో-ఆర్డినేటర్ గోరుమంతుల ప్రవీణ్ కుమార్ గంప వేణుగోపాల్‌ను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ బలోపేతానికి, కాంగ్రెస్ సిద్ధాంతాల ప్రచారానికి గంప వేణుగోపాల్ మరింత కృషి చేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో యువ నాయకులు మ్యాదరి శివాగ్ని, మగ్గిడి నందు, అచ్చంపేట నియోజకవర్గ యువ నాయకుడు వంగనూర్ శివకుమార్, నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ కాంగ్రెస్ యువ నాయకుడు మల్లె సునీల్, ఎన్ఆర్ఐ యువ నాయకుడు సూర్య రోహన్ దత్త తదితరులు పాల్గొన్నారు.



# భూ వివాదం సేపద్యంలో వ్యక్తిపై పారతో దాడి చేసి హత్య యత్నం చేసిన ఇద్దరు నిందితులు అరెస్టు

## - సర్కిల్ ఇన్స్పెక్టర్ కే. రవీందర్

కొనరావుపేట, ఆగస్టు.14(ప్రజాజ్యోతి)




భూ వివాదం సేపద్యంలో పారతో దాడి చేసిన ఇద్దరు నిందితులను అరెస్టు చేసినట్లు సిఐ కె రవీందర్, ఎస్సై కె ప్రశాంత్ రెడ్డి, తెలిపారు.కోనరావుపేట మండలం వట్టిమల్ల గొల్లపల్లి గ్రామానికి చెందిన సామల శ్రీనివాస్, అతని వదిన సామల లచ్చవ్వ, లకు గ్రామానికి చెందిన పెద్ద గొల్ల సత్తయ్యతో, బీరప్ప ఆలయం దగ్గర గల ఎనిమిది గంటల వ్యవసాయ భూమి ఆ భూమికి వెళ్లే దారి విషయంలో కొన్ని రోజులుగా వివాదం జరుగుతుంది. ఈ వివాదంపై ఈనెల 12న గ్రామంలోని కుల సంఘం ఆధ్వర్యంలో పంచాయతీ నిర్వహించగా ఇరుపక్షాల మధ్య వివాదం జరగడంతో సమస్య పరిష్కారం కాలేదు అనంతరం అదేరోజు మధ్యాహ్నం శ్రీనివాస్, మరియు లచ్చవ్వ, వివాదం గల భూమి వద్దకు వెళ్లి సత్తయ్య భూమిలో రాళ్లు హద్దుగా పెట్టారు కొద్దిసేపటికి అక్కడికి సత్తయ్య రాగా తన పొలంలో రాళ్లను పెట్టడాన్ని ప్రశ్నించడంతో వారి ఇరువూరి మధ్య గొడవ జరిగింది. ఈ క్రమంలో శ్రీనివాస్ మరియు లచ్చవ్వలు సత్తయ్య బ్రతికి ఉంటే తమ భూమి సమస్య పరిష్కారం కాదని ఎలాగైనా సత్తయ్యను చంపాలనే ఉద్దేశంతో పథకం ప్రకారం సత్తయ్యను శ్రీనివాస్ తన వెంట తెచ్చుకున్న పారతో తలపై బలంగా కొట్టడంతో సత్తయ్య తలకు రక్తస్రావం జరిగింది ఈ విషయంపై అదే రోజు రాత్రి కొనరావుపేట పోలీస్స్టేషన్లో కేసు నమోదు చేశారు. దర్యాప్తులో భాగంగా శ్రీనివాస్, లచ్చవ్వ,లను శుక్రవారం రోజు పోలీసులు అరెస్టు చేసి రిమాండ్కు తరలించారు. ఈ కేసు దర్యాప్తులో కృషిచేసిన ఎస్ఐ కే. ప్రశాంత్ రెడ్డిని, మరియు పోలీస్ సిబ్బందిని సిఐ,కే. రవీందర్, అభినందించారు.

# శ్రీరామ నామస్మరణతోనే దేశానికి, ధర్మానికి శ్రీరామ రక్ష ...

## - రామాజీపేట్ సర్పంచ్ బెజ్జంకి మోహన్, ఉపసర్పంచ్ ఇద్దం సుధీర్ రెడ్డి...

రాయికల్, ఆగస్టు 14 (ప్రజా జ్యోతి)



రామాజీపేట్‌లో శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామివారి 70వ తిరునక్షత్ర మహోత్సవాల సందర్భంగా వికాస తరంగిణి ఆధ్వర్యంలో శ్రీరామ హృదయ కలశ యాత్రశ్రీరామ పాదయాత్ర ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు శ్రీనివాస్, వికాస తరంగిణి బాధ్యులు వేల్పుల స్వామి యాదవ్‌లు శ్రీరామ కలశం, చిన్నజీయర్ స్వామివారి చిత్రపటాన్ని సర్పంచ్ బెజ్జంకి మోహన్, ఉపసర్పంచ్ ఇద్దం సుధీర్ రెడ్డి, శ్రీరామాలయ చైర్మన్ కోల రాజు, మాజీ ఎంపీటీసీ, బీజేపీ మండల అధ్యక్షులు ఆకుల మహేష్‌లకు అందజేశారు. అనంతరం శ్రీ ఆంజనేయ స్వామి ఆలయం నుంచి శ్రీరామాలయం వరకు "జై శ్రీరామ్" నినాదాలతో భక్తిశ్రద్ధలతో పాదయాత్ర నిర్వహించారు. శ్రీరామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీరామ నామస్మరణతోనే దేశానికి, ధర్మానికి రక్షణ లభిస్తుందని, సమృద్ధిగా వర్షాలు కురిసి ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. లోకకల్యాణం, దేశానికిధర్మానికి రక్షణ, ధర్మపాలకుల పరిరక్షణ, ధర్మస్థాపన జరగాలని శ్రీరాముడిని ప్రార్థించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో బేతి మల్లారెడ్డి, కందుల రాజేందర్, ప్రెస్ క్లబ్, వికాస తరంగిణి బాధ్యులు గన్నవరం గంగాధర్, ఆకుల సత్యం, బొమ్మకంటి లక్ష్మీనారాయణ, జకిలేటి రాజు, మ్యాకల గంగన్న, తెనుగు ఎర్రన్న, భక్తులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపంపిణీ వ్యవస్థ మరింత పటిష్టం

## - ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి

**తిమ్మాపూర్, ఆగస్టు 14 ( ప్రజాజ్యోతి )**

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతు స్మార్ట్ రేషన్ కార్డుల జారీతో ప్రజాపంపిణీ వ్యవస్థ మరింత పటిష్టవంతమవుతుందని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. శుక్రవారం తిమ్మాపూర్ మండలండలంలోని మన్నెంపల్లి, మక్తపల్లి, రామహనుమాన్ నగర్ గ్రామాల్లో నూతనంగా ఏర్పాటు చేసిన చౌకధరల రేషన్ దుకాణాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పంద్రాగస్టు రోజున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంగారెడ్డిలో కార్డులు అందజేయడం ద్వారా స్మార్ట్ రేషన్ కార్డుల జారీ ప్రక్రియకు శ్రీకారం చుట్టనున్నారని చెప్పారు. అదే సమయంలో రాష్ట్రవాప్తంగా అన్ని నియోజకవర్గాల్లోనూ స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని చేపడతారన్నారు. ప్రజాపంపిణీ వ్యవస్థలో సాంకేతికను జోడిస్తూ తీసుకు వచ్చిన డిజిటల్ సేవల వల్ల రేషన్ దారులకు మరింత మేలు చేకూరుతుందని, సరకుల పంపిణీ ప్రక్రియ మరింత పారదర్శకంగా సాగుతుందన్నారు. పేద కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ఆహార భద్రతకు ఇక స్మార్ట్ రేషన్ కార్డులే ఆధారమని ఆయన పేర్కొన్నారు. పేదలకు అందించే బియ్యం వారి కుటుంబాలకు నిజంగా ఉపయోగపడాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం ఈ విధానంలో మార్పులు తీసుకొచ్చిందన్నారు. రేషన్ కార్డులు కలిగిన అర్హులైన లబ్ధిదారులందరికీ చౌక ధరలకు నిత్యావసర సరుకులు అందించడమే ప్రజా పంపిణీ వ్యవస్థ ప్రధాన లక్ష్యమన్నారు. గతంలో పంపిణీ చేసిన దొడ్డు బియ్యాన్ని ప్రజలు వినియోగించేందుకు ఆసక్తి చూపకపోవడంతో వ్యాపారులకు విక్రయించిన సందర్భాలు ఉన్నాయని పేర్కొన్నారు. ప్రజల



ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం దొడ్డు బియ్యానికి బదులుగా సన్న బియ్యాన్ని పంపిణీ చేస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సన్న బియ్యాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రేషన్ దుకాణాల ద్వారా సరుకుల పంపిణీలో పారదర్శకత పాటించాలని, లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా డీలర్లు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ తహసీల్దార్ కర్ర శ్రీనివాస్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేశ్, ప్యాక్స్ చైర్మన్ గోపు మల్లారెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ చెన్నబోయిన రవి, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి దావు సంపత్ రెడ్డి, పార్టీ నాయకులు సుధగోని లక్ష్మినారాయణ గౌడ్, తుమ్మనపల్లి శ్రీనివాసరావు, మామిడి అనిల్ కుమార్, గంకిడి లక్ష్మారెడ్డి, అనోద శ్రీనివాస్, బుధారపు శ్రీనివాస్, కొండల్ రావు, చింతల లక్ష్మారెడ్డి, తిరుపతిరెడ్డి, పొట్ట శ్రీనివాస్,తాళ్లపల్లి కిరణ్, పెంట నోద్ కుమార్, రెడ్డిగాని రాజు, తమ్మనవేణి రాములు యాదవ్, పోతుగంటి శ్రీనివాస్, మాచర్ల శ్రీనివాస్, మధు తదితరులు పాల్గొన్నారు.

# యువత మాదకద్రవ్యాలపై అప్రమత్తంగా ఉండాలి

## - సుల్తానాబాద్ సిఐ రంజిత్ రావు

**ఎలిగేడు ,ఆగస్టు 14 (ప్రజాజ్యోతి )**

యువత మత్తు పదార్థాలకు అలవాటు పడి తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని సుల్తానాబాద్ సిఐ రంజిత్ రావు ఎలిగేడు ఎస్సై ఎల్ మధుకర్లు అన్నారు. శుక్రవారం ఎలిగేడు మండలం బురహాన్ మియాపేట గ్రామంలో రహదారి భద్రత మంచి అలవాట్లపై అవగాహన సమావేశాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు అలవాటు పడితే కన్న తల్లిదండ్రులతో పాటు సమాజం చులకనగా చూస్తుందన్నా గంజాయి సాగు చేసిన చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామాల్లో గంజాయి సేవించే వారి పేర్లను సమాచారం ఇస్తే సమాచారాన్ని గోప్యంగా ఉంచి గ్రామాలను గంజాయి రహిత గ్రామాలుగా తీర్చిదిద్దుతామన్నారు. ప్రజలు ఆన్లైన్ మోసాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు సోషల్ మీడియాలో వచ్చే సమాచారాన్ని నమ్మవద్దన్నారు నకిలీ సైబర్ గాళ్లు ఓటిపి పేర్లతో బ్యాంకు లావాదేవీలను కాజేస్తారని హెచ్చరించారు ఎవరైనా సైబర్ మోసాలకు మోసపోతే 1930కు సమాచారం ఇవ్వాలన్నారు.



# అదుపుతప్పిన గ్రానైట్ రాయి.. తృటిలో తప్పిన ముప్పు

**కొడిమ్యాల,ఆగస్ట్ 14,(ప్రజాజ్యోతి):**

మండలం పూడూర్ గ్రామ సమీపంలోని కరీంనగర్‌జగిత్యాల ప్రధాన రహదారిపై గ్రానైట్ రాయి అదుపుతప్పి పడటంతో విద్యుత్ స్తంభం ధ్వంసమైంది. గ్రానైట్ రాయి రహదారి పక్కకు పడటంతో స్తంభం విరిగిపోయి విద్యుత్ తీగలు కిందకు వేలాడాయి. దీంతో వాహనదారులు అప్రమత్తమయ్యారు. ప్రమాద సమయంలో రహదారిపై వాహనాల రాకపోకలు తక్కువగా ఉండటంతో పెను ప్రమాదం తప్పిందని స్థానికులు తెలిపారు. రహదారి పక్కన రాయి శిథిలాలు, మట్టి పేరుకుపోవడంతో వాహనదారులకు ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందన్నారు. అధికారులు వెంటనే స్పందించి విరిగిన విద్యుత్ స్తంభాన్ని తొలగించి, రహదారిపై పేరుకుపోయిన శిథిలాలను తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.



# బోయిన్‌పేట్ ముదిరాజ్ సంఘం కమిటీ హాల్ నిర్మాణ పనులకు భూమి పూజ

**మంథని, ఆగస్టు 14 (ప్రజాజ్యోతి):**

మంథని మున్సిపాలిటీ పరిధిలోని బోయిన్‌పేట్ లో ముదిరాజ్ సంఘం కమిటీ హాల్ నిర్మాణ పనులను శుక్రవారం భూమి పూజ చేసి మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్ ప్రారంభించారు. ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవతో మొదటి విడత రూ. 15 లక్షలు, ప్రస్తుతం రెండో విడతగా రూ. 20 లక్షల నిధులు మంజూరు చేయడంతో కమిటీ హాల్ నిర్మాణ పనులకు ముగ్గు పోసి శ్రీకారం చుట్టారు. బోయిన్‌పేట్ ముదిరాజ్ సంఘం అభివృద్ధి పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపిస్తూ కమిటీ హాల్ నిర్మాణానికి రెండవ సారి నిధులు మంజూరు చేసిన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సంఘం తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈ మౌనిక, మున్సిపల్ వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి, 7వ వార్డు కౌన్సిలర్ జంబోజు శ్రీమతి సమ్మయ్య, బోయిన్‌పేట్ ముదిరాజ్ సంఘం పెద్దలు, నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.



# పోయిన పుస్తెలు.. సీసీ కెమెరాలతో గుర్తింపు

## - పిసి సతీష్ ను అభినందించిన ఎస్ఐ ఎం.ప్రవీణ్ కుమార్

**ధర్మారం, ఆగస్టు14(ప్రజా జ్యోతి న్యూస్):**

సీసీ కెమెరాలతో పోయిన బంగారం గుర్తింపు,మండలంలోని షాపింగ్ మాల్ వద్ద కొండాపూర్ గ్రామానికి చెందిన ఎనగందుల స్రవంతి బట్టలు తీసుకుని వెళ్తుండగా సుమారు ముప్పావు తులం బంగారు పుస్తెలు,గుండ్లు ఉన్న పర్సును పోగొట్టుకున్నారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించగా, ఎస్ఐ ఎం. ప్రవీణ్‌కుమార్ ఆదేశాల మేరకు పీసీ సతీష్ సీసీ కెమెరా ఫుటేజీని పరిశీలించి బంగారు పర్సును తీసుకున్న వ్యక్తిని గుర్తించారు. అనంతరం అతడిని పిలిపించి బంగారు ఆభరణాలను స్రవంతికి తిరిగి అప్పగించారు. పిసి సతీష్ ను ఎస్ఐ ఎం.ప్రవీణ్ కుమార్ అభినందించారు. పోలీసుల చొరవపై బాధితురాలు కృతజ్ఞతలు తెలిపారు.



# మంథనిలో శ్రీకృష్ణ సేవ విద్య చైతన్య యాత్ర ప్రారంభం

**మంథని, ఆగస్టు 14 (ప్రజాజ్యోతి):**



పెద్దపెల్లి జిల్లా కేంద్రంలో ఉచిత విద్య, వసతి భవన నిర్మాణం కోసం యాదవులు సహకరించాలని శ్రీకృష్ణ సేవ విద్య చైతన్య యాత్ర మంథని పట్టణంలో ఘనంగా ప్రారంభించారు. యాదవ చారిటబుల్ ట్రస్ట్, అఖిల భారత యాదవ మహాసభ సంయుక్తంగా పెద్దపెల్లి జిల్లా వ్యాప్తంగా నిర్వహించే ఈ యాత్ర మంథనిలో శుక్రవారం ప్రారంభించగా అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షుడు మేకల మల్లేశం యాదవ్, గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు సలేంద్ర రాములు యాదవ్, అఖిల భారత యాదవ మహాసభ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు సల్వాల సుమలత లు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో శ్రీకృష్ణ మాలాధారణతో యాత్రను యాదవ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు మారం తిరుపతి యాదవ్, సభ్యుడు మేకల నరసయ్య యాదవ్ లు విద్య చైతన్య యాత్ర నడిపించుటకు పూనుకున్నారన్నారు.పెద్దపల్లి జిల్లాలో యాదవ, బడుగు బలహీన వర్గాల పేద పిల్లలు చదువులో వెనకబడుతున్నారని వారిని చదువుకు దగ్గర చేయాలనే ఉన్నత చదువులకు ప్రేరేపించాలని సదుద్దేశంతో ఈ యాత్ర కొనసాగిస్తున్నామన్నారు. ఒక గొప్ప సంకల్పంతో మొదలుపెట్టిన ఈ యాత్రకు అందరూ సహకరించాలని కోరారు. సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు.యాత్ర ప్రారంభం కంటే ముందు కాకతీయ పాఠశాలలో విద్యార్థులకు చెడు అలవాట్లపై అవగాహన కలిపిస్తూ చెడు అలవాట్ల మానాలని మంచి అలవాటులను నేర్చుకోవాలని విద్యార్థులతో ట్రస్ట్ అధ్యక్షులు మారం తిరుపతి యాదవ్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలోఅఖిలభారత యాదవ మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి గుంపుల ఓదెల యాదవ్, మహిళా సంఘం ప్రధాన కార్యదర్శి ఆవుల లత యాదవ్, ఉపాధ్యక్షురాలు గుంపుల లక్ష్మీ యాదవ్, జిల్లా కార్యదర్శులు రజిత యాదవ్, రూపా యాదవ్, కోశాధికారి అనూష యాదవ్, మంథని మండల ఉపాధ్యక్షులు వేముల లక్ష్మణ్ యాదవ్, ప్రధాన కార్యదర్శి పెగడ శ్రీనివాస్ యాదవ్, గొర్రెల కాపర్ల సంక్షేమ సంఘం పెద్దపల్లి మండల అధ్యక్షుడు దాడి చంద్రమౌళి, అధిక సంఖ్యలో యాదవులు పాల్గొన్నారు.

## రెండిళ్లలో చోరీ... బంగారం, నగదు అపహరణ

### - మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి - ఎస్సై జగదీశ్వర్

**చిగురుమామిడి/ఆగస్టు 14, ప్రజా జ్యోతి**



చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామంలో తాళం వేసిన రెండిళ్లలో చోరీ జరిగింది. ఎస్సై తెలిపిన జగదీశ్వర్ తెలిపిన వివరాల ప్రకారంఈ నెల 11వ తేదీ మధ్యాహ్నం నుండి 14వ తేదీ ఉదయం మధ్యలో గుర్తుతెలియని వ్యక్తులు ఈ చోరీలకు పాల్పడ్డారు.గ్రామానికి చెందిన దేవులపల్లి జ్యోతి (55) ఇంటి తాళాలు పగులగొట్టి ఇంటిలోని బీరువా లో ఉన్న రూ.50,000 నగదు, తులం బంగారు ఆభరణాలు, రెండు అల్యూమినియం సామాన్లు ఎత్తుకెళ్లారు. మొత్తం నష్టం రూ.81,000 వరకు ఉంటుందని అని తెలిపారు. అదే విధంగా అదే గ్రామానికి చెందిన శ్రీమూర్తి వెంకటముత్యం ఇంట్లోనూ దొంగలు చొరబడి సుమారు 90 తులాల వెండి వస్తువులతో పాటు రూ.15,000 నగదును దోచుకెళ్లారు. ఈ రెండు ఘటనలపై కేసులు నమోదు చేసి, దర్యాప్తు వేగవంతం చేసినట్లు ఎస్సై తెలిపారు. క్లూస్ టీమ్ ద్వారా ఆధారాలు సేకరిస్తున్నామని, నిందితులను త్వరలోనే పట్టుకుంటామని వెల్లడించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఈ వరుస చోరీల నేపథ్యంలో పోలీసులు ప్రజలను అప్రమత్తం చేశారు. ఊళ్లకు వెళ్లేవారు ఇళ్లకు నాణ్యమైన తాళాలు వేసుకోవాలని, విలువైన బంగారు, వెండి ఆభరణాలు మరియు నగదును ఇంట్లో ఉంచకుండా సురక్షిత ప్రాంతాల్లో భద్రపరుచుకోవాలని ఎస్సై సూచించారు.ప్రయాణాల సమయంలో నమ్మకమైన పొరుగువారికి సమాచారం ఇవ్వాలని, ఇళ్ల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు. రాత్రివేళల్లో ఇంటి పరిసరాల్లో వెలుతురు ఉండేలా చూసుకోవాలని, గ్రామంలో అనుమానాస్పద వ్యక్తులు సంచరిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని అన్నారు..

## ప్రజల సౌకర్యార్థం గ్రామ సేవా సమితి ఆధ్వర్యంలో బస్ షెల్టర్ నిర్మాణం

**రాయికల్, ఆగస్టు 14 (ప్రజా జ్యోతి)**



రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలో ప్రజల దీర్ఘకాలిక డిమాండ్ మేరకు గ్రామ సేవాసమితి ఆధ్వర్యంలో లక్ష రూపాయల నిధులతో ప్రభుత్వ హైస్కూల్ దగ్గర నూతనంగా నిర్మించిన బస్ షెల్టర్ ను శుక్రవారం సమితి అధ్యక్షులు అనుపురం చిన్న లింబాద్రిగౌడ్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని విద్యార్థులు, మహిళలు,వృద్ధులు ఎండ, వర్షాల్లో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఈ సమస్యను పరిష్కరించేందుకు గ్రామ సేవా సమితి సభ్యులందరూ కలిసి నిర్ణయం తీసుకున్నామన్నారు.గ్రామ అభివృద్ధికి ప్రభుత్వ నిధులతో పాటు ప్రజా భాగస్వామ్యం కూడా అవసరమని ఆయన అన్నారు.భవిష్యత్తులోనూ గ్రామ అభివృద్ధికి ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు.బస్ షెల్టర్ ప్రారంభంతో ఇకపై గ్రామస్తులు ఎలాంటి వాతావరణంలోనైనా సురక్షితంగా బస్సుల కోసం వేచి ఉండవచ్చని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నీరటి శ్రీనివాస్, ఆత్మ చైర్మన్ గంగారెడ్డి, ఉప సర్పంచ్ నాగిరెడ్డి సాయిరెడ్డి, వార్డ్ మెంబర్ నిగ భూమేష్ ,గ్రామ సేవా సమితి ఉపాధ్యక్షులు ఓరగంటి శేఖర్, కార్యదర్శి సిరికొండ రాజు, కోశాధికారి నాగిరెడ్డి మల్లారెడ్డి, సలహాదారుడు రొట్టె శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు, గ్రామ పెద్దలు, నాయకులు, వార్డు సభ్యులు, యువకులు, మహిళలు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని సమితి సభ్యులను అభినందించారు.

## ఎమ్మార్వో ఎంపీడీవోలకు వినతి పత్రం అందజేసిన బి ఆర్ ఎస్ యూత్ నాయకులు

**గొల్లపెల్లి ఆగస్టు 14 ప్రజాజ్యోతి**

గొల్లపల్లి మండల కేంద్రంలో బిఆర్ఎస్ యూత్ మరియు విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో పెన్షన్లు పునరుద్ధన చేయాలని శుక్రవారం రోజున ఎం ఆర్ ఓ ఎంపీడీఓ లకు వేరువేరుగా వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ యూత్ నాయకుడు అవారి చందు మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు 420 హామీల్లో ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాల ఆరు నెలలు పూర్తయినప్పటికీ ఒక్కహామీ కూడా పూర్తిస్థాయిలో నెరవేర్చలేకపోయింది అని అన్నారు ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన పెన్షన్లలో తెలంగాణ ఆడబిడ్డల జీవనాధారం అయినటువంటి బీడీల పెన్షన్ లేకపోవడం బాధాకరం అన్నారు అలాగే వృద్ధాప్య పెన్షన్ లేకపోవడం వయసు పైబడిన వృద్ధులకు ఇబ్బంది అవుతుందన్నారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్పందించి బీడీల వృద్ధాప్య పెన్షన్లు కూడా అప్లికేషన్లు తీసుకొని వాటిని కూడా అర్హులకు అందేలా చొరవ తీసుకోవాలని అన్నారు అలాగే తెలంగాణ మహిళా సమాజానికి ఇస్తా అన్నటువంటి మహాలక్ష్మి పథకం కింద 2500 కూడా అర్హుల నుండి దరఖాస్తు తీసుకొని పథకం అమలు చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో యూత్ నాయకులు కసాని గంగాధర్ దొంగల రాజు కోమల్ల జలంధర్ బొడ్ల గంగాధర్ ఆవుల సాయి చింతకుంట శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు





# ఎరువుల దుకాణాలపై ఆకస్మిక దాడులు, 'ప్రజాజ్యోతి' కథనానికి స్పందన.

## స్టాక్, బిల్లులపై క్షుణ్ణంగా తనిఖీలు, ఎంఆర్‌పీ కంటే అధిక ధరకు విక్రయిస్తే చర్యలు తప్పవని హెచ్చరిక






**ఎండపల్లి, ఆగస్ట్ 14, ప్రజా జ్యోతి**

ఎరువుల కొనుగోలులో రైతుల నుంచి అదనపు వసూళ్లు జరుగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదంటూ 'ప్రజాజ్యోతి'లో వెలువడిన కథనానికి అధికారులు స్పందించారు. రైతులకు ఎరువులు నాణ్యమైనవిగా, నిర్ణీత ధరలకే అందేలా చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా ఎండపల్లి మండల కేంద్రంలోని శుక్రవారం రోజున పలు ఎరువుల దుకాణాలపై తహశీల్దార్ ఎడ్ల అనిల్‌కుమార్, మండల వ్యవసాయ అధికారి కమల్ల మహేష్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. రికార్డులు. నిల్వల పరిశీలన, అధికారులు దుకాణాల్లో ఉన్న ఎరువుల నిల్వలను ప్రత్యక్షంగా పరిశీలించడంతో పాటు స్టాక్ రిజిస్టర్లు, బిల్ బుక్స్, పాయింట్ ఆఫ్ సేల్ పిఓఎస్ మిషన్లలో నమోదైన వివరాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. రికార్డుల్లో నమోదైన నిల్వలకు, దుకాణాల్లో భౌతికంగా ఉన్న నిల్వలకు మధ్య వ్యత్యాసం ఉందా, రైతులకు విక్రయించిన ఎరువులకు సరైన బిల్లులు జారీ చేస్తున్నారా, పి ఓ ఎస్ ద్వారా విక్రయాలు నమోదు చేస్తున్నారా ,అనే తదితర అంశాలను పరిశీలించారు. ఎరువులను ప్రభుత్వం నిర్ణయించిన ఎంఆర్‌పీ కంటే అధిక ధరలకు విక్రయించడం, రైతుల నుంచి అదనపు మొత్తాలు వసూలు చేయడం, కృత్రిమ కొరత సృష్టించడం వంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని వ్యాపారులు ఎరువుల కొరత ఉందంటూ రైతులను ఇబ్బందులకు గురిచేయడం, నిబంధనలకు విరుద్ధంగా విక్రయాలు జరపడం సహించబోమని అధికారులు స్పష్టం చేశారు. ప్రతి రైతు ఎరువులు కొనుగోలు చేసినప్పుడు తప్పనిసరిగా బిల్లు లేదా రశీదు ఇవ్వాలని అధికారులు దుకాణదారులకు స్పష్టం చేశారు. బిల్లు ఇవ్వకుండా విక్రయాలు జరపడం, రికార్డుల్లో తక్కువగా చూపించడం వంటి అక్రమాలకు పాల్పడితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులు కూడా ఎరువులు కొనుగోలు చేసిన అనంతరం తప్పనిసరిగా బిల్లు తీసుకోవాలని సూచించారు. ఎరువుల కొనుగోలు సమయంలో అదనపు వసూళ్లపై రైతుల నుంచి ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో అధికారులు చేపట్టిన ఆకస్మిక తనిఖీలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. 'ప్రజాజ్యోతి' కథనంతో అధికారులు స్పందించి క్షేత్రస్థాయిలో తనిఖీలు చేపట్టడంపై రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అయితే తనిఖీలు ఒక్కరోజుకే పరిమితం కాకుండా మండలంలోని అన్ని ఎరువుల దుకాణాలపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని రైతులు కోరుతున్నారు.

# ప్రతి సోమవారం మండల స్థాయి ప్రజావాణి: ఎంపీడీఓ స్వరూప

**కొడిమ్యాల, ఆగస్ట్ 14,(ప్రజాజ్యోతి):**




ప్రజల సమస్యలను స్థానిక స్థాయిలోనే త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రతి సోమవారం మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు కొడిమ్యాల ఎంపీడీవో స్వరూప శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంటల వరకు ఈ కార్యక్రమం జరుగుతుందని వెల్లడించారు. ప్రజలు తమ సమస్యలు, విజ్ఞప్తులపై నేరుగా దరఖాస్తులు సమర్పించవచ్చని తెలిపారు. మండల స్థాయి అధికారులు అందరూ నిర్ణీత సమయానికి తప్పనిసరిగా హాజరై, ప్రజల నుంచి వచ్చిన అర్జీలను స్వీకరించి సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పారదర్శకమైన, బాధ్యతాయుతమైన పాలన అందించడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో కోరారు.

# వృద్ధులు, బీడీ కార్మికులపై ఎందుకీ వివక్ష? రేవంత్ రెడ్డిని నిలదీసిన దావ వసంత సురేష్





**బీర్ పూర్, ఆగస్టు 14 (ప్రజా జ్యోతి):**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడుస్తున్నా, కొత్త పెన్షన్ల మంజూరులో వృద్ధులు, బీడీ కార్మికులపై వివక్ష చూపడం దారుణమని జగిత్యాల జిల్లా తొలి జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత సురేష్ మండిపడ్డారు. శుక్రవారం సారంగాపూర్ మండల కేంద్రంలో బిఆర్ఎస్ నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రజా పాలన పేరిట 4 సార్లు అప్లికేషన్లు తీసుకొని ప్రజల కాగితాల ఖర్చులను వృధా చేశారు తప్ప, ఇప్పటివరకు ఒక్క కొత్త పెన్షన్ కూడా ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అప్లికేషన్లు తీసుకోవడం తప్ప ఇచ్చేది లేదు చచ్చేది లేదు అన్నట్టుగా రేవంత్ రెడ్డి పనితీరు ఉందని ఎద్దేవా చేశారు. ఈ నెల 31 వరకు కొత్త పెన్షన్లకు గడువు ఇచ్చిన ప్రభుత్వం, అందులో వృద్ధాప్య, బీడీ కార్మికుల పెన్షన్ల ఆప్షన్లను ఎందుకు తీసేసిందని ప్రశ్నించారు. 18 ఏళ్లు నిండిన మహిళలకు మహాలక్ష్మి కింద రూ. 2,500 ఇస్తామన్న హామీ ఏమైందని, కళ్యాణ లక్ష్మి కింద ఇస్తానన్న తులం బంగారం ఇప్పటివరకు ఒక్కరికైనా ఇచ్చారా అని నిలదీశారు. కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను రేవంత్ రెడ్డి నీరుగారుస్తున్నారని, అతి తక్కువ కాలంలోనే ప్రజల చేత తిట్లు తింటున్న మూర్ఖపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని విమర్శించారు. వెంటనే వృద్ధాప్య, బీడీ పింఛన్లను, మహాలక్ష్మి పథకాన్ని అమలు చేయాలని, అలాగే మండలాల వారీగా సదరం క్యాంపులు నిర్వహించి దివ్యాంగులకు పెన్షన్లు వచ్చేలా చూడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తేలు రాజు, మాజీ పాక్స్ చైర్మన్ సాగి సత్యం రావు, నాయకులు జగన్, గంగారెడ్డి, రామచంద్ర రెడ్డి, రమేష్, భాస్కర్ నాయక్, శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచ్ రమేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# గీత కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

## - ప్రతి సొసైటీకి 5 ఎకరాల భూమి కేటాయించాలి

## - కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల రమణ గౌడ్





**కోరుట్ల, ఆగస్టు 14 ప్రజాజ్యోతి**

తాటి, ఈత చెట్ల పెంపకానికి ప్రతి గీత కార్మికుల సొసైటీకి ఐదు ఎకరాల చొప్పున భూమి కేటాయించాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల రమణ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

### - అమరుల యాదిలో గీతన్నల చైతన్య యాత్ర

కల్లుగీత కార్మికులకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 2 నుంచి 18 వరకు అమరుల యాదిలో గీతన్నల చైతన్య బస్సు యాత్ర నిర్వహిస్తున్నట్లు రమణ గౌడ్ తెలిపారు. శుక్రవారం చైతన్య యాత్ర కోరుట్ల పట్టణంలోని కొత్త బస్టాండ్ సమీపంలోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకోగా గీత కార్మికులు, గౌడ్ సంఘాల నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా రమణ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో హామీ ఇచ్చిన విధంగా గీత కార్మికుల పెన్షన్‌ను రూ.4 వేలకు పెంచాలని, ప్రమాదాల్లో మృతి చెందిన వారికి రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా అందించాలని కోరారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 30 నెలలు దాటినా వృత్తిలో ప్రమాదాలకు సంబంధించిన సుమారు రూ.20 కోట్ల ఎక్స్‌గ్రేషియా పెండింగ్‌లోనే ఉందని ఆరోపించారు.

### - 50 ఏళ్లు నిండిన గీత కార్మికులకు పెన్షన్ ఇవ్వాలి

50 సంవత్సరాలు నిండిన గీత కార్మికులకు పెన్షన్ అందించేందుకు జీవో ఉన్నప్పటికీ కొత్తగా దరఖాస్తులు స్వీకరించడం లేదని ఆయన అన్నారు. గీత కార్మికులు కొత్తగా ఎలాంటి డిమాండ్లు చేయడం లేదని, ఎన్నికల సమయంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలనే అమలు చేయాలని కోరుతున్నామని స్పష్టం చేశారు. ఏజెన్సీ ప్రాంతాల్లోని గీత కార్మికుల సొసైటీలను పునరుద్ధరించి సంక్షేమ పథకాలను వర్తింపజేయాలని డిమాండ్ చేశారు.

### - 2.30 లక్షల మందికి రక్షణ కవచం అందించాలి

కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వృత్తిలో ప్రమాదాలను నివారించేందుకు ప్రభుత్వం అందిస్తున్న కాటమయ్య రక్షణ కవచం రాష్ట్రంలోని ప్రతి గీత కార్మికుడికి అందించాలని కోరారు. రాష్ట్రంలో సభ్యత్వం కలిగిన సుమారు 2.30 లక్షల మంది గీత కార్మికులు ఉండగా కేవలం 30 వేల మందికే రక్షణ కవచాలు అందాయని తెలిపారు. వృత్తి చేస్తున్న ప్రతి ఒక్కరికీ వెంటనే రక్షణ కవచాలు అందించాలని ప్రభుత్వాన్ని కోరారు.

### - నీరా పరిశ్రమలను ప్రోత్సహించాలి

తాటి, ఈత చెట్ల పెంపకానికి ప్రతి సొసైటీకి ఐదు ఎకరాల చొప్పున భూమి కేటాయించాలని, నీరా, తాటి, ఈత ఉత్పత్తుల ఆధారిత పరిశ్రమలను ప్రోత్సహించాలని వెంకటేశ్వర్లు కోరారు. నందనంలోని నీరా ప్రాజెక్టును వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. బడ్జెట్‌లో నీరాకు కేటాయించిన రూ.25 కోట్లు, గీత కార్మికుల సంక్షేమానికి కేటాయించిన రూ.67 కోట్లను వెంటనే విడుదల చేసి ఖర్చు చేయాలని కోరారు.

### - ట్యాంక్‌బండ్‌పై సర్వాయి పాపన్న విగ్రహం ఏర్పాటు చేయాలి

గీత కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకే చైతన్య యాత్ర నిర్వహిస్తున్నామని నాయకులు తెలిపారు. ఆగస్టు 18లోగా హైదరాబాద్ ట్యాంక్‌బండ్‌పై సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని ప్రతిష్ఠించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జగిత్యాల జిల్లా అధ్యక్షులు రమేష్ గౌడ్, తెలంగాణ గౌడ యువజన వేదిక రాష్ట్ర యువజన నాయకులు రమేష్ గౌడ్, తెలంగాణ గౌడ గీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు పొన్నం తిరుపతి గౌడ్, బహుజన గళం వ్యవస్థాపక అధ్యక్షులు లింగంపల్లి నరేష్, ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ ఎంజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చెట్టుపెల్లి లక్ష్మణ్ తదితరులు చైతన్య యాత్రకు స్వాగతం పలికి సంఘీభావం తెలిపారు.

